RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006 9494220260

సంపుటి - 02 సంచిక - 55 పేజీలు - 04 వెల - 04/- శనివారం 30 నవంబర్ 2024





## గవర్నర్ ను కలిసిన సీఎం చంద్రబాబు

**ఏపీకి వచ్చిన మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్**


**కోవింద్ గౌరవార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చంద్రబాబు హాజరు**

**కోవింద్, గవర్నర్, చంద్రబాబు మధ్య గంటపాటు భేటీ**

అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ గౌరవార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ భేటీ జరిగింది. ఈ భేటీలో కోవింద్ కూడా పాల్గొన్నారు. కోవింద్, అబ్దుల్ నజీర్, చంద్రబాబు మధ్య ఈ సమావేశం దాదాపు గంట పాటు సాగింది. రాజ్ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కూడా విచ్చేశారు.భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ రెండ్రోజుల పర్యటన నిమిత్తం నిన్న విజయవాడ వచ్చారు. ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ అధికారిక బంగ్లాలో కోవింద్ బస చేయనున్నారు. రేపు (శనివారం) కేఎల్ యూనివర్సిటీలో జరిగే స్నాతకోత్సవంలో కోవింద్ పాల్గొంటారు.

## డిసెంబర్ 12న స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్

**సీఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందులో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047కి సంబంధించిన విజన్ డాక్యుమెంట్ ను ఆవిష్కరించేందుకు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. నీతి ఆయోగ్‌తో పాటు పలు ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ఈ విజన్ డాక్యుమెంట్‌పై 17 లక్షల మంది మేధావులు, వివిధ రంగాల్లో నిపుణులు, సామాన్యులు తమ సూచనలు, సలహాలు అందించారు. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుని డాక్యుమెంటు నమూనాను రూపొందించి ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇక డిసెంబర్ 12న విద్యార్థులు, సామాన్యుల సమక్షంలో ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నారు.అలాగే ఈ విజన్‌కు సంబంధించి ఇప్పటికే సీఎం చంద్రబాబు 10 సూత్రాలను ప్రకటించిన విషయం విధితమే. పేదరికం లేని సమాజం, ఉపాధి కల్పన, నైపుణ్యం– మానవవనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయంలో సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు -బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అనే ప్రధాన సూత్రాలు ఈ డాక్యుమెంట్ లో ఉంటాయని సీఎం ఇప్పటికే స్పష్టం చేశారు.

## కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు

- అధికారుల నిర్లక్ష్యంతో దేశభద్రతకు తీవ్ర ముప్పు
- మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్‌డౌన్ చేస్తాం
- పీడీఎస్ బియ్యంతో ఉన్న షిప్ సీజ్ చేయండి
- అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- కాకినాడ పోర్టులో పట్టుబడిన అక్రమ రేషన్ బియ్యం సందర్భంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2లో



## అమరావతిలో నేషనల్ కన్ స్ట్రక్షన్ అకాడమీ

**అకాడమీ ఏర్పాటుకు కేంద్రం అంగీకారం**

**ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడి**

అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి కేంద్రం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోంది. తాజాగా అమరావతిలో మరో కేంద్ర సంస్థ నెలకొల్పాలని నిర్ణయించింది. నేషనల్ అకాడమీ అఫ్ కన్‌స్ట్రషన్ ను నెలకొల్పేందుకు కేంద్రం నిర్ణయించిందని ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం వల్ల యువత స్కిల్ డెవలప్‌మెంట్‌లో అభివృద్ధిలో ముందడుగు వేస్తామని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వైపు అమెరికాలోని గ్రాండ్ క్యాన్యన్ తరహాలో గండికోటను అభివృద్ధి చేసే బాధ్యతను కూడా కేంద్రం తీసుకుంది. గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లను మంజూరు చేసింది. చరిత్రాత్మక గండికోట వైభవాన్ని పునరుద్ధరించడానికి, పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి కేంద్రప్రభుత్వం ఆ నిధులు మంజూరు చేసింది. కోట అభివృద్ధితో పాటు స్థానిక నదీ పరివాహక ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా అందుబాటులోకి తెచ్చేందుకు ఆ నిధులను వినియోగించనున్నారు. గండికోట ప్రాభవం, ప్రాశస్త్యం భవిష్యత్ తరాలకు తెలియజేసేలా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమే

**: ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ**



**గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్న ఏపీ ప్రభుత్వం**

**ఈగల్ చీఫ్ గా ఆకే రవికృష్ణ**

**డ్రగ్స్, గంజాయి నివారణపై అందరికీ అవగాహన అవసరమన్న రవికృష్ణ**

అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి : గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్)ని ఏపీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈగల్ చీఫ్ గా ఆకే రవికృష్ణను నియమించారు.

మీడియాతో రవికృష్ణ మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకున్నా, సరఫరా చేసినా నేరమేనని చెప్పారు. డ్రగ్స్, గంజాయి నివారణపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ (%చీణూా%) చట్టం ఎంత కఠినమైనదో అందరికీ తెలియాలని చెప్పారు.

ఈ కేసుల్లో దోషులుగా తేలితే ఏడాది నుంచి 20 ఏళ్ల వరకు శిక్షలు ఉన్నాయని తెలిపారు. రూ. 2 లక్షలకు పైగా జరిమానా విధించే అవకాశముందని చెప్పారు. ఈ చట్టం కింద విద్యార్థిపై కేసు నమోదైతే అతడికి చాలా నష్టం జరుగుతుందని అన్నారు.

## అబద్ధాల్లో జగన్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చు

**పలు అంశాలపై ప్రశ్నలు గుప్పించిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి**



అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి : అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. "అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు?.. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని.. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

## ప్రజల్లోకి వెళ్లనున్న జగన్

**సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు**

**సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం**

**పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే సమావేశం**

అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి : జిల్లాల పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు.. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రతి బుధ, గురువారం కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు. పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. అలాగే రోజుకు మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో భేటీ కానున్నట్లు జగన్ తెలిపారు. తాను జిల్లాల పర్యటనలకు వచ్చేలోగానే జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి నుంచి మండలస్థాయి వరకు వివిధ విబాగాలకు సంబంధించిన అధ్యక్షులు, అన్ని కమిటీలు పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఇప్పటికే చెప్పామన్నారు.

మిగతా 2లో





## నేడు అనంతపురం జిల్లాలో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన

2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు

- అధికారుల నిర్లక్ష్యంతో దేశభద్రతకు తీవ్ర ముప్పు - మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్‌డౌన్ చేస్తాం
- పీడీఎస్ బియ్యంతో ఉన్న షిప్ సీజ్ చేయండి -అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం
- కాకినాడ పోర్టులో పట్టుబడిన అక్రమ రేషన్ బియ్యం సందర్భంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్






కాకినాడ,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి :
'కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు. ఇక్కడ నుంచి ఇంత భారీగా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నార'ని ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తీర ప్రాంతంలో అక్రమ రవాణా విషయంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందితే అది దేశ భద్రతకే భంగం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 'పోర్టు నుంచి ఇంత పెద్ద ఎత్తున రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నప్పుడు... భవిష్యత్తులో పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు అక్రమ రవాణా దిగుమతి కావని గ్యారంటీ ఏంటి? ఈ అక్రమ మార్గాల్లో కసబ్ వంటి ఉగ్రవాదులు వచ్చే ప్రమాదం ఉండదా?' అని అధికారులను నిలదీశారు. కాకినాడ పోర్టు నుంచి జరుగుతున్న అక్రమ రవాణా కార్యకలాపాలపై కేంద్రం, దర్యాప్తు సంస్థల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. శుక్రవారం కాకినాడ యాంకరేజ్ పోర్టులో రేషన్ బియ్యంతో పట్టుబడిన స్టెల్లా ఎల్ నౌక వద్దకు రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రితో శ్రీ నాదెండ్ల మనోహర్ గారితో కలిసి ప్రత్యేక బోట్‌లో వెళ్లి పరిశీలించారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "కాకినాడ పోర్టు అంటే స్మగ్లర్లకు స్వర్గధామంగా మారిపోయింది. బియ్యం అక్రమ రవాణాపై కఠినంగా వ్యవహరించాలి అని చెబుతున్నా క్షేత్ర స్థాయి అధికారులకి ఇంకా మెతగ్గా ఉంటున్నారు. స్మగింగ్ చేసేవాడు ఒక్క బియ్యంతో ఆగడు. మత్తు పదార్థాలు, పేలుడు పదార్థాలను కూడా స్మగ్లింగ్ చేస్తాడు. రాజకీయ ఒత్తిళ్లు అని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే అది దేశ భద్రతకే పెనుముప్పు గా మారుతుంది.

**- ప్రతిసారీ ప్రజా ప్రతినిధులు వచ్చి ఆపాలా..?**

కాకినాడ చుట్టు పక్కల చాలా జాతీయ సంస్థలు, పెద్ద పెద్ద కంపెనీలు ఉన్నాయి. అక్రమ రవాణా మార్గాల్లో ప్రమాదకర శక్తులు వస్తే ఆయా సంస్థలు, కంపెనీల రక్షణకు భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితులు ఉంటే ఉగ్రవాదులను రెడ్ కార్పెట్ వేసి పిలిచినట్లే. ప్రతిసారీ ప్రజాప్రతినిధులు వస్తేనే బియ్యం అక్రమ రవాణాపై చర్యలు తీసుకుంటారా..? రేషన్ బియ్యం మాఫియా వెనుక ఉన్న బోటు ఓనర్లు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులు, దీని వెనకున్న శక్తులపై కేసులు నమోదు చేయండి. దీని వెనుక ఉన్నది ఎంతటి వారైనా చర్యలు తీసుకోవాలి.

- కాకినాడ పోర్టును స్మగ్లింగ్ హబ్ గా మార్చేశారు

కాకినాడ పోర్టును స్మగ్లింగ్ కు అడ్డాగా మార్చేశారు. పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొంత మంది అక్రమార్కులు స్మగ్లింగ్ చేస్తూ కోట్లు కూడబెడుతున్నారు. రేషన్ మాఫియా వెనుక ఎవరున్నా వదిలిపెట్టం. మొత్తం నెట్ వర్క్‌ను బ్రేక్ డౌన్ చేస్తాం. రేషన్ బియ్యం పేదప్రజలకు మాత్రమే అందాలి. ప్రైవేట్ పోర్టు అయితే ఏదైనా చేయవచ్చు అనుకుంటున్నారేమో? కూటమి పాలనలో అటువంటివి కుదరవు. నేను వస్తున్నాను అంటే ఎస్పీ సెలవు మీద వెళ్లిపోయారు.

రేషన్ బియ్యం ఒక్కటే ఇక్కడ స్మగ్లింగ్ జరుగుతుందో... ఇంకేదైనా జరుగుతున్నాయో ఎవరికి తెలుసు? ఇక్కడ నుంచి ఎంత గంజాయ్ బయటకు వెళ్తుందో ఎవరికి తెలుసు? అక్రమార్కులపై స్థానిక ప్రజాప్రతినిధులు కూడా దృష్టి సారించాలి. షిప్ సీజ్ చేసి... దీని వెనుక ఉన్నదెవరు నివేదిక ఇవ్వాల"ని అధికారులను ఆదేశించారు.

# నేడు అనంతపురం జిల్లాలో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన



అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి :ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా బొమ్మనహాల్ మండలం నేమకల్లు ఇందిరమ్మ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్వయంగా ముఖ్యమంత్రి పింఛన్ల పంపిణీలో భాగస్వాములవుతున్నారు. రచ్చబండ తరహాలో నేమకల్లు గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి సమావేశమౌతారు. శనివారం ఉదయం 11 గంటలకు: తాడేపల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన విజయవాడ విమానాశ్రాయానికి బయలుదేరుతారు. 11.40: విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 12.25 గంటలకు బెంగళూరు విమానాశ్రాయానికి చేరుకుంటారు. 12.45: బెంగళూరు విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో నేమకల్లు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 12.45 గంటల నుంచి 12.50 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకూ విశ్రాంతి తీసుకుంటారు. 1.20 గంటలకు హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 1.25 గంటలకు నేమకల్లు ఇందిరమ్మ కాలనీకి చేరుకుంటారు. 1.25 గంటల నుంచి 1.55 గంటల వరకూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. 1.55 గంటల నుంచి 2.00 గంటల వరకూ నేమకల్లులోని ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. ఆ తరువాత 3.05 గంటల వరకూ స్థానిక ప్రజలతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 3.10 గంటలకు నేమకల్లు హెలిప్యాడ్‌కు చేరుకొని 3.15 గంటల వరకూ ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. 3.45 గంటలకు హెలిక్యాప్టర్‌లో బెంగళూరుకు బయలుదేరుతారు.

## విద్యావ్యవస్థపై మంత్రి నారాలోకేశ్ కొత్త నిర్ణయం



అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి : ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీ, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. డిసెంబర్ 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహించాలని మంత్రి నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఈ మెగా సమావేశానికి ప్రజాప్రతినిధులు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థలను ఆహ్వానిస్తూ మంత్రి లోకేష్ శుక్రవారం లేఖను విడుదల చేశారు. విద్యావ్యవస్థకు అతి పెద్ద పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాలల బలోపేతానికి, విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిగా సమావేశం ఉండనుందన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రమంతా ఒకేసారి డిసెంబర్ 7న విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం జరుగనుందని తెలిపారు. సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. వార్డు సభ్యుల నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ... సర్పంచ్ నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రజాప్రతినిధులు అందరూ రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని కోరారు. ఒకే పాఠశాలలో కాకుండా వారి వారి గ్రామాల పాఠశాలల్లో జరిగే మెగా పేరెంట్- టీచర్ మీటింగ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ద్వారా పిల్లల చదువు, పరివర్తన, క్రమశిక్షణను తల్లిదండ్రులు తెలుసుకోవచ్చి మంత్రి లోకేష్ లేఖలో పేర్కొన్నారు.

# వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ




న్యూఢిల్లీ,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి :
వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో భాస్కర్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీచేస్తూ... తదుపరి విచారణ మార్చికి వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును సీబీఐ విచారిస్తోంది. దాదాపు హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరనే దానిపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ హత్య చేసిందేవరో కోర్టు తుది తీర్పు తర్వాతనే తేలనుంది. సీబీఐ సుదీర్ఘకాలంగా కేసును విచారిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గింది. వాస్తవానికి వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించినా.. కుదరలేదు. చివరికి తెలంగాణ హైకోర్టులో ఆయన ముందస్తు బెయిల్ పొందడంతో అవినాష్ అరెస్ట్ విషయం వెనక్కి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా.. వివేకానంద రెడ్డి హత్య ఎందుకు జరిగింది.. ఈ హత్యలో ఎవరు పాత్రదారులు.. ఎవరు సూత్రదారులు అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు విచారణ పూర్తి చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తర్వాత.. న్యాయస్థానం తీర్పు తర్వాత ఈ హత్యలో దోషులు ఎవరో అధికారికంగా తేలుతుంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు సీబీఐ విచారణ మందగించింది. ఓవైపు ఎన్నికల సమయం కావడంతో కొంత గ్యాప్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లుగా సీబీఐ ఈ కేసులో అసలు నిందితులను అరెస్ట్ చేసే ప్రయత్నం చేసినా.. గత వైసీపీ ప్రభుత్వం ఏదో విధంగా వారి విధులకు ఆటంకం కలిగిస్తూనే ఉందనే ఆరోపణలు ఉన్నాయి. నిందితులను కాపాడేందుకు జగన్ తీవ్రంగా ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. దర్యాప్తు సక్రమంగా జరగకుండా మాజీ సీఎం జగన్ కుట్రలు చేసినట్లు ప్రచారం జరిగింది. ఏకంగా సీబీఐ అధికారులపై కేసులు నమోదు చేసిన సందర్భాలు చూశాము. దర్యాప్తు సంస్థల అధికారుల నైతికతను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం గత వైసీపీ ప్రభుత్వం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైసీపీ అధికారంలో లేదు. జగన్ ప్రజల మద్దతును కోల్పోయారు. ఈ నేపథ్యంలో సీబీఐ వివేకా కేసు దర్యాప్తును వేగవంతం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రజల్లోకి వెళ్లనున్న జగన్

తన కార్యక్రమం మొదలైన తర్వాత మండలస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు పార్టీ వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమం చేస్తామని.. ఆ తర్వాత బూత్ కమిటీల నుంచి గ్రామ కమిటీల ఏర్పాటు చేసే కార్యక్రమం కూడా చేపడతామన్నారు. గ్రామస్థాయిలో కార్యకర్త నుంచి ఎమ్మెల్యే, ఎంపీ వరకు ప్రతి ఒక్కరికీ ఒక ఫేస్ బుక్, ఇన్‌స్టా, వాట్సప్ ఉండాలి. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా దాన్ని వీడియో తీసి అప్ లోడ్ చేయాలి. యూట్యూబ్‌లో కూడా పోస్ట్ చేయాలని జగన్ స్పష్టం చేశారు. సంవత్సరం పూర్తయ్యే సరికి గ్రామంలో తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును ప్రశ్నిస్తూ ప్రతి ఇంట్లోంచి వాయిస్ రావాలన్నారు. అది మనం చేస్తూ, మన కార్యకర్తలతో చేయించాలని సలహా ఇచ్చారు. సూపర్ సిక్స్ ఏమైంది? ఏమైంది సూపర్ సెవన్? మాకు చెప్పిన మాటలు ఏమయ్యాయి? అన్న దగ్గర నుంచి మొదలైన ప్రశ్నల వర్షం... ఏమైంది మా స్కూల్? ఏమైంది మా హాస్పిటల్? ఏమైంది మా పంటల కొనుగోలు పరిస్థితి? ఏమైంది మా ఆర్బీకే అన్నవరకు ప్రశ్నలు లేవాలని సూచించారు. ఇది జరగాలంటే మండల, మున్సిపాల్టీ వార్డు స్థాయిలో మీరు చాలా కీలకమైన పాత్ర పోషించాలి. మండలస్దాయి వరకు బలోపేతం చేసే దిశగా మీరంతా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. తన కార్యక్రమం మొదలైన తర్వాత మండల స్థాయి నుంచి గ్రామ స్దాయి వరకు నాతో పాటు మీరూ, నేనూ ఇద్దరం కలిసి పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం చేయాలి. ఇది మన ఎజెండా. గతంలో మనకు 151 స్థానాలు వచ్చాయి. ఈ సారి తెలుగుదేశం పార్టీని సింగిల్ డిజిట్‌కు పరిమితం చేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి కష్టాలుంటాయి, నష్టాలుంటాయని కేరెక్టర్, క్రెడిబులిటీ మనం పడేస్తే మరలా ఏరుకోవడం కష్టం. కష్టకాలంలో ఉన్నప్పుడే మనకు అదొక పరీక్ష అని పార్టీ నేతలకు సూచించారు.

# అమరావతి రాజధాని... ఎవరూ కదల్చకుండా బాబు మాస్టర్ ప్లాన్

అమరావతి,నవంబర్ 29ఆంధ్ర ప్రగతి :
ఏపీకి రాజధాని ఏది అంటే ఏమో అనేలా ఉండేది గత అయిదేళ్ల వైసీపీ ఏలుబడిలో పరిస్థితి. ఇలా ఎందుకు అంటే మూడు రాజధానులు అంటూ నాడు వైసీపీ ప్రభుత్వం చేసిన రాజకీయ విన్యాసం ఆ రేంజిలో ఉంది మరి అంటారు. ఆఖరికి రాజధాని ఏపీకి ఉందా లేదా అన్నది కూడా అర్థం కాకుండా పోయింది. అదొక జోక్ గా కూడా అంతా చెప్పుకునే విషాదంగా మారింది. నిజానికి ఎంతో చరిత్ర కలిగిన ఏపీకి రాజధాని లేకపోవడం దాని మీద కామెంట్స్ అన్నీ అయిదు కోట్ల ఏపీ జనాలను విపరీతంగా బాధించాయి. ఇది విభజన కంటే కూడా అతి పెద్ద గాయంగా మనసులను కలచివేసింది. అందుకే 2024లో వైసీపీకి దిమ్మదిరిగేలా తీర్పు ఇచ్చారు. కూటమికి చరిత్రలో నిలిచిపోయేలా 164 సీట్లను కట్టబెట్టి ఏలుకోమని భారీ చాన్స్ ఇచ్చారు. ఇదిలా ఉంటే 2014లో విభజన ఏపీలో తొలిసారి సీఎం గా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు చాలా దూరదృష్టిలో అమరావతి రాజధాని నిర్మాణానికి తలపెట్టారు. ప్రపంచ రాజధానిగా చేయాలని అనుకున్నారు. గొప్ప గొప్ప డిజైన్లు వేయించారు. నవ నగరాల నిర్మాణం అని కూడా ప్రతిపాదించారు. పేరెన్నిక గన్న ప్రఖ్యాత సంస్థలను అమరావతి రాజధానికి రప్పించి పెట్టుబడులు పెట్టించారు. వారికి భూ కేటాయింపులు చేశారు. అన్నీ అనుకున్నట్లుగా జరిగే ఈ పాటికి అమరావతి ఒక రూపునకూ షేపునకూ వచ్చేది అని అంటున్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని కదపాలని చూసింది అన్న విమర్శలు ఎదుర్కొంది. అమరావతిని ఏమీ చేయడం లేదు అది శాసన రాజధానిగా ఉంటుందని వైసీపీ చెప్పినా అక్కడ తట్టెడు మట్టి వేసి ఏదైనా అభివృద్ధి పని తలపెట్టకపోవడంతో పాటు విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్ అంటూ ప్రచారం చేయడం తో కథ రివర్స్ అయింది. పోనీ విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అయినా చేశారా అంటే అదీ లేదు. కర్నూల్ కి హై కోర్టు అన్నారు కానీ అక్కడ కూడా ఏమీ జరగలేదు. ఇలా మూడు ప్రాంతాల ప్రజల మనోభావాలతో వైసీపీ రాజకీయం చేసిందని ప్రత్యర్థి పార్టీలు చేసిన ప్రచారమే జనాగ్రహానికి కారణం కూడా అయింది. మొత్తానికి వైసీపీని ఘోరంగా మూడు




ప్రాంతాలలోనూ ఓడించేశారు.ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తన తొలి ప్రాధాన్యత అమరావతి మీదనే ఉంచింది. అమరావతిలో గత అయిదేళ్ళలో అభివృద్ధి కానరాక అడవి మాదిరిగా అంతా తయారైంది. దాంతో జంగిల్ క్లియరెన్స్ కి అంతా సిద్ధం చేసింది. ఆ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. మరో వైపు చూస్తే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడవసారి అధికారంలోకి రావడంలో కీలకమైన పాత్ర పోషించిన టీడీపీ తన పలుకుబడిని ఈ విధంగా వాడుకుని అమరావతికి ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల నిధులను మంజూరు చేయించుకుంది. మరో వైపు వివిధ ఏజెన్సీల ద్వారా ఇంకో 12 వేల కోట్ల రూపాయలను కూడా నిధులను సేకరిస్తోంది. దాదాపుగా ముప్పయి వేల కోట్ల రూపాయల నిధులతో అమరావతి రాజధానిని 2027 నాటికల్లా ఒక షేప్ కు తీసుకురావాలని టీడీపీ కూటమి తలపోస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే అమరావతి రాజధాని అని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ అయితే ఇప్పటిరాకా రిలీజ్ చేయలేదు. దాని మీద విశాఖకు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి ఒకరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. ఇక కూటమి ప్రభుత్వం కూడా ఈ విషయంలో అప్రమత్తంగానే ఉంది. అమరావతి ఏపీకి రాజధని అని గెజిట్ నోటిఫికేషన్ తెచ్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఎన్డీయే ప్రభుత్వంలో టీడీపీ కూడా ఉన్నందువల్ల బీజేపీ చెవిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయం వేశారు అని అంటున్నారు. దానికి కేంద్ర పెద్దలు కూడా సానుకూలంగా స్పందించారు అని అంటున్నారు. డిసెంబర్ నెలాఖరులోగా అమరావతి ఏపీకి రాజధాని అని కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తుంది. అదే కనుక జరిగితే అమరావతికి అదే అతి పెద్ద రాజముద్ర గా ఉంటుంది అని అంటున్నారు. అమరావతి రాజధానిని ఇక మీద ఎవరు అధికారంలోకి వచ్చినా కదిపేందుకు వీలు ఉండదని అంటున్నారు. ఆ విధంగా గట్టి బిగింపులతోనే కూటమి ప్రభుత్వం అమరావతిని ఏపీకి శాశ్వత రజాధానిగా చేయబోతోంది. దాని వల్ల పెట్టుబడులు పెట్టే వారికి పరిశ్రమలు స్థాపించేవారికి కూడా పూర్తి స్థాయిలో నమ్మకం వస్తుందని అంటున్నారు. ఒక్క గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్ అయితే చాలు అమరావతి అభివృద్ధి పరుగులు పెడుతుందని అంటున్నారు. మొత్తానికి వైసీపీ నినాదం అయిన మూడు రాజధానుల ముచ్చట చరిత్రలోనే కలసిపోతుంది అని అంటున్నారు అమరావతి ఏపీకి ఎప్పటికీ శాశ్వత రాజధానిగా ఉండబోతోంది అని అంటున్నారు. దాంతో ఎవరికీ ఏ డౌట్లో లేకుండా కేంద్రం రాజముద్ర వేయనుంది అని అంటున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 30 నవంబర్ 2024

# స్థలం ఉండి సొంతిల్లు లేనివారు కొత్త ఇళ్లకు దరఖాస్తు చేసుకోండి.

## -డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 29:
సొంతిల్లు లేని వారికి పీఎంఏవై (అర్బన్)-2.0 కింద కొత్తగా గృహాల మంజూ రుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, స్థలాలున్న వారికి పీఎంఏవై (అర్బన్) కింద కేంద్రం రూ.1.50 లక్షలు, రాష్ట్రం రూ. లక్ష రూపాయలు మొత్తం 2.50 లక్ష రూపాయలు ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లించనుంది. పీఎంఏవై గ్రామీణ్ కింద గ్రామాలకు ఒక ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ప్రభుత్వం చెల్లించనుంది. అర్హులు దరఖాస్తు ఫారంతోపాటు భార్య, భర్త ఇరు వురి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లతో సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని గ్రామాలకు త్వరగా మరియు పట్టణాలకు వచ్చే ఏడాది ఆమోదించబడునని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.

# డాక్టర్ రవి కృష్ణకు ప్రతిష్టాత్మక జాతీయ ఐఎంఏ పురస్కారం.!

## -డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక సామాజిక సేవా పురస్కారం.
## -25 సంవత్సరాల సామాజిక సేవకు ఐఎంఏ జాతీయస్థాయి గుర్తింపు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 29:
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతి ఏటా జాతీయ మహాసభల సందర్భంగా ప్రధానం చేసే పురస్కారాలను ప్రకటించారు. జాతీయస్థాయిలో ప్రతి ఏటా నిస్వార్ధ సామాజిక సేవలు చేసిన ఒకరికి ప్రకటించే ప్రతిష్టాత్మక డాక్టర్ జ్యోతి ప్రసాద్ గంగూలి స్మారక పురస్కారానికి ఈ సంవత్సరం నంద్యాలకు చెందిన ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణను ఎంపిక చేసినట్టుగా జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అశోకన్, డాక్టర్ అనిల్ నాయక్ ఢిల్లీలో ప్రకటించారు. గత పాతిక సంవత్సరాలుగా నిర్విరామంగా డాక్టర్ రవి కృష్ణ నంద్యాలలో చేస్తున్న వివిధ సామాజిక సేవా



కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా పురస్కార ప్రకటనలో తెలియజేశారు. ఈ పురస్కారాన్ని డిసెంబర్ 27, 28వ తేదీలలో హైదరాబాదులో జరగనున్న 99వ ఐఎంఏ జాతీయ మహాసభలలో అందజేయనున్నారు. ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి,తక్షణ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జయచంద్ర నాయుడు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణి ధర్, రాష్ట్ర శాఖ ఆర్థిక కార్యదర్శి డాక్టర్ తుమ్మల కార్తీక్, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనీల్ కుమార్ తదితరులు డాక్టర్ రవికృష్ణను అభినందించారు.

# వడ్డెర్ల మహాసభకు ముఖ్య అతిధి గా అభిరుచి మధు కు ఆహ్వానం



ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 29:డిసెంబర్ లో జరగబోయే వడ్డెర్ల మహాసభకు ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా బిజెపి నంద్యాల కోఆర్డినేటర్ డాక్టర్ అభిరుచి మధును ఆహ్వానించడం జరిగిందని అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు సుబ్బరాయుడు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సభా కార్యక్రమం నందవరం గ్రామంలో జిల్లా మహాసభ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈ సభకు ఆంధ్ర తెలంగాణ కర్ణాటక నుంచి వడ్డెర కులస్తులు మేధావులు రాజకీయ నాయకులు అదే విధముగా రాష్ట్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు డైరెక్టర్లు సంఘం పెద్దలు ఇతర కార్యకర్తలతో భారీగా ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఇప్పుడు మన ఏపీ రాష్ట్రంలో ప్రకటించడం జరుగుతున్నది కర్ణాటకలో ప్రకటించడం జరుగుతుంది ముఖ్యమైన డిమాండ్స్ ను 30 ఉన్నాయి ఏపీ రాష్ట్రంలో వడ్డెరలు 45 లక్షల పైన ఉన్నారు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యాభలంగా మనం వెనకబడి ఉన్నామని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఐకమత్యంతో మన హక్కులు పోరాడుకుందాం వడ్డెర్ల కోసం ప్రత్యేకంగా ఏర్పడాలని చేస్తున్నాము. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ సభకు మన సమస్యలను ఈ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు జీవిత చరిత్రను కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది.అఖిలభారత వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు అందరినీ ఆహ్వానిస్తున్నారు. నంద్యాల టౌన్ వడ్డెర సంఘం నాయకులు ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ నంద్యాల బిజెపి ప్రధాన కార్యదర్శి వడ్డే చల్లా మదిలేటి అఖిలభారత మానవ హక్కుల సంఘం జాతీయ కార్యదర్శి గోగుల వడ్డే గోపాలు మహానంది అన్నదాన సేవ వడ్డె వెంకటేశ్వరరావు వడ్డే శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ శిశు మరణాల రేటు జీరో స్థాయికి తీసుకరండి.

## -గర్భిణీ స్త్రీ, బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించండి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.







ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 29:
పుట్టిన వెంటనే నవజాత శిశువులు మృత్యువాత పడకుండా నిరంతరాయంగా పాలఫ్ చేస్తూ పిల్లలను సంరక్షించే బాధ్యత వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మేటర్నిటీ అండ్ చైల్డ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫరుల్లా, జిజిహెచ్ గైనకాలజిస్ట్ డా. పద్మజ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.శ్రీజ, డిఐఓ డా. ప్రసన్న, ఐసిడిఎస్ పిడి లీలావతి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ప్రసవ సమయంలో, అప్పుడే పుట్టిన నవజాత శిశువును సంరక్షించుకోవడంలో మెళుకువలతో కూడిన శిక్షణ ఇవ్వాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ప్రసవం తర్వాత మాతృ మరణాలు జరిగి పిల్లలను అనాధలు చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా తల్లి బిడ్డలను సంరక్షించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం భాధకరమన్నారు. ఇది నాపని, ఇది వాళ్ళపని ఒకరి మీద ఒకరు వేసుకోకుండా సమన్వయంతో పనులు చేసుకుంటూ వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసమే ప్రతి సోమవారం అధికారులు, సిబ్బందిని ఒకే చోట సమావేశపరిచి కోఆర్డినేషన్ ఇబ్బంది లేకుండా పలు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో వెళ్లడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ఇటీవల తాను అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసినప్పుడు చిన్న గదిని కూడ శుభ్రం పెట్టుకోలేని స్థితిలో వున్నారన్నారు. పిల్లలకు గ్రుడ్లు ఇవ్వడంలో, పోషణ్ అభియాన్ కిట్ల సరఫరాలో నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. గత సమావేశంలో నాలుగు మాతృ మరణాలు, మూడు శిశుమరణాలు జరిగాయని... వచ్చే సమావేశానికి జీరో స్థాయిలో ఉండాలని చెప్పినప్పటికీ ప్రస్తుత క్వార్టర్లో మూడు శిశు మరణాలు, ఒక మాతృ మరణం జరగడం బాధాకరమన్నారు. మాతృ శిశు మరణాల నివారణలో వైద్యశాఖ స్త్రీశిశు సంక్షేమ శాఖలు పూర్తిగా వైఫల్యం చెందాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.
పౌష్టికాహార లోపం, రక్తహీనత, సకాలంలో వైద్యం అందకపోవడం, పుట్టిన వెంటనే సరైన చికిత్స చేయకపోవడం, ముందస్తుగా ప్రసవం వంటి తదితర కారణాలతో మృత్యువాత పడుతున్నారని క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు మెరుపరచుకొని భవిష్యత్తులో ఎలాంటి మాతృ, శిశు మరణాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ వైద్య, స్త్రీ శిశు సంక్షేమ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మలమైన భక్తియే ముక్తికి త్రోవ

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

ఆంధ్ర ప్రగతి ప్యాపిలి నవంబర్ 29:
నిర్మలమైన భక్తియే ముక్తికి త్రోవ అని, అటువంటి నిర్మలమైన భక్తిని అలవరచుకోవాలంటే సత్పురుషుల సాంగత్యం అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ప్యాపిలి లోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీఈశ్వర స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోమాతతో, చిన్నారులతో శ్రీ వేంకటేశ్వర స్వామి వేషధారణతో పురవీధుల గుండా అత్యంత కోలాహలంగా శోభాయాత్ర నిర్వహించారు. ఇందులో శ్రీ సరస్వతి



శిశుమందిర్ విద్యార్థులు ప్రదర్శించిన కోలాటాలు, ఘోష్, ఆనక్ , శంఖు వాయిద్యాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణం, మహాభారతం భగవద్గీతలపై రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ తొగట సురేశ్ బాబు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు డాక్టర్ దేవి దయానంద సింగ్, ఆలయ కమిటీ నిర్వాహకులు కంచి నరేశ్, రాం ప్రతాప్, సరస్వతి విద్యాపీఠం కోశాధికారి యం. రామాంజనేయులు, వాల్మీకి సంఘం నాయకులు బంగి నాగరాజు, శరశ్చంద్ర నాథ్ సింగ్, రవీంద్ర నాథ్ సింగ్, వి. అశోక్ కుమార్, కె.లక్ష్మీ రంగయ్య, శిషుమందిర్ ప్రధాన ఆచార్యులు డి. రామాంజనేయులు, సహ ప్రధానాచార్యులు యం.వాసు, ఆచార్యులు శ్రీనివాసులు, రమణయ్య, పార్వతి, సరిత, చెక్కభజన, కోలాటం భజన గురువు డి.టి.నాగేంద్రతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చాంద్ బడా లోని నీటి బోరింగ్ ల సమస్యలను పరిష్కరించండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 29:
నంద్యాల పట్టణంలోని 11వ వార్డు చాంద్ బాడా లో 3 చోట్ల నీటి బోరింగ్ సమస్యలు ఉన్నాయి. 1.భారత్ స్కూల్ పక్కన మట్టం సందులో ఉన్న బోరింగ్ పూర్తిగా చెడిపోయిన బోరింగ్ సమస్యలను పరిష్కరించాలని మరియు కొత్త సిమెంట్ రోడ్డు వేయడం వలన 2 బోరింగ్ చుట్టుగల సిమెంట్ కట్ట రోడ్డులో కలిసిపోయింది1 నూర్ నర్సింగ్ హెూమ్ దగ్గర ఉన్న బోరింగ్ అదేవిధంగా పిఏవిరెసిడెన్సీ బ్యాక్ సైడ్ ఉన్న బోరింగ్ లకు చుట్టూ కొత్త సిమెంట్ కట్ట వేయాలి అని11వ వార్డు చాంద్ బాడా ఎస్ డి పి ఐ పార్టీ బ్రాంచ్ ప్రెసిడెంట్ రియాజ్ మరియు బ్రాంచ్ జనరల్ సెక్రటరీ షేక్ సోహెల్ 11వ వార్డు సచివాలయం అడ్మిన్ సెక్రటరీ మగ్బుల్ హుస్సేన్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది.

# జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ముమ్మర తనిఖీలు.

## -ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు.
## -అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసేందుకు విస్తృత తనిఖీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 29:
నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో విస్తృత తనిఖీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ, అక్రమ మద్యం ,పిడిఎస్ రైస్ , గంజాయి మొదలగు వాటిని అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు విసిబుల్ పోలీసులు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో సైబర్ క్రైమ్



,రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్ వాడకం వల్ల జరిగే నష్టాలు ,మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో నేరనియంతరణ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా




విసిబుల్ పోలింగ్ తనిఖీలు ఆయా గ్రామాలలో పోలీసు అధికారులు వారి సిబ్బందిచే ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ ప్రజలకు శాంతిభద్రతలపై భరోసా కల్పించారు.

# ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పై కేసు నమోదు.



ఆంధ్ర ప్రగతి అమరావతి నవంబర్ 29:
ఏపీ సచివాలయ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి పై తాజాగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా మద్యం పార్టీ నిర్వహించారనే అభియోగంతో ఆయనపై ఎఫ్ ఐ ఆర్ నమోదయింది. అయితే, త్వరలో ఆంధ్రప్రదేశ్ సచివాలయం క్యాంటీన్ కమిటీ ఎలక్షన్స్ ఉన్న నేపథ్యంలో వెంకట్రామిరెడ్డి ఉద్యోగులకు మందు పార్టీ ఇచ్చారని తెలుస్తోంది. తాడేపల్లి లోని ఓ గార్డెన్ లో మద్యం, విందు భోజనం ఏర్పాటు చేశారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై సచివాల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి వివరణ ఇచ్చారు. తాము నిర్వహించింది మందు పార్టీ కాదని తెలిపారు. బయట నుంచి వచ్చిన కొందరు బాటిల్స్ తెచ్చుకున్నారని అన్నారు. మొత్తం 150 మంది విందుకు హాజరయ్యారని, వారందరికీ మూడు నాలుగు బాటిళ్లు సరిపోతాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యకు పాల్పడుతుందని, మూడుకుమించి బాటిల్స్ ఉంటే చట్ట ప్రకారం నేరమని వెంకట్రామిరెడ్డి అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఉమామి తబ్లీగ్ ఇజ్ తెమా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.!

## -రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.








ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు/నంద్యాల నవంబర్ 29: 2025 జనవరి 7,8,9 తేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరిగే ఉమామి తబ్లీగ్ ఇజ్ తెమా కార్యక్రమాన్ని ఇజ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు విజయవంతం చేయాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణ శివారు ప్రాంతంలో తబ్లీగ్ ఇజ్ తెమా కార్యక్రమ ఏర్పాట్లపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్లతో కలిసి ఇజ్ కమిటీ సభ్యులచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జనవరి 7,8,9 తేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరగబోయే ఉమామి తబ్లిగే ఇజ్తెమా కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఇజ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఇస్తామాకు హాజరయ్యే అసంఖ్యాక జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలకు కేటాయించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే అక్కడున్నటువంటి అధికారులకు తెలియజేయాలని తెలిపారు. గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కర్నూలులో నన్నూరు టోల్ ప్లాజా దగ్గర కూడా ఇస్తామాను ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చంద్రబాబు నాయుడు గారు ఇస్తామాకు 10 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు అప్పుడు అధికారుల సహకారంతో ఇస్తామను జయప్రదం చేయడం జరిగిందని అలాగే మరొకసారి నంద్యాల జిల్లా ఆత్మకూరులో ఇస్తామాకు అవకాశం కల్పించడం అల్లా దయనే అని ఈ అవకాశాన్ని కూడా మనమందరం సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని కోరారు . అలాగే ఇస్తామాకు వచ్చేవారి కోసం నిర్వాహకులు కమిటీలను ఏర్పాటు చేసుకొని ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా కమిటీ వారు అన్ని చర్యలు తీసుకుని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని మంత్రి తెలిపారు.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉమామి తబ్లీగ్ ఇజ్ తెమా కార్యక్రమం జిల్లాలో జరగడం అదృష్టమని పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాల సహకరిస్తామన్నారు. పవర్ సప్లై, త్రాగునీటి వసతి, బారికేడింగ్, పారిశుధ్యం, టాయిలెట్ తదితర మౌలిక వసతులన్నీ ఇజ్ కమిటీ సభ్యులతో సంబంధిత అధికారులను అనుసంధానం చేసి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. ఆరు జిల్లాల నుండి వచ్చే దాదాపు రెండు లక్షల మందికి అవసరమయ్యే ఏర్పాట్లు చేసేందుకు పకడ్బందీ ప్రణాళిక వేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, స్థానిక ఆర్డిఓ, ఇతర ఉన్నత స్థాయి అధికారులను కోఆర్డినేట్ చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. అవసరమయ్యే అన్ని శాఖల నుండి ప్రతిపాదనలు తీసుకొని చక్కటి ప్రణాళికతో ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు.







ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో పెద్ద ఎత్తున జరిపే ఇజ్ తెమా కార్యక్రమ నిర్వహణ కోసం మంత్రితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధుల మంజూరుకు ఒప్పించామన్నారు గతంలో కూడా కర్నూలులో జరిగిన ఇజ్ తెమా కార్యక్రమానికి 10 కోట్ల రూపాయలు పెద్ద ఎత్తున మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం రావడం మన అదృష్టమని అందరూ కలిసి ఎలాంటి సమస్యలు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలని సూచించారు. గతంలో తాను మంత్రిగారి సహకారంతో షాది ఖానాలు, మసీదుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయించి పూర్తి చేయించడం జరిగిందన్నారు.

జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా పకడ్బందీ ప్రణాళిక చేపట్టడంతో పాటు లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అలాగే పార్కింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే హెల్ప్ డిస్క్ ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిపుత్రులకు అందని చదువులు..!

### -ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.

### -గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిందే.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబరు 29: రాష్ట్రవ్యాప్తంగా గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతోవిద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతుందని, ఓవైపు విద్యా సంవత్సరం ముగిస్తుండడంతో పాఠ్యాంశాలు ఇప్పటికే పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. సమ్మెలో గురువులు పోరాటానికి దిగితే ఈ ఏడాది చదువు లేలా అంటూ వేలమంది విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారని, ఇదే కొనసాగితే పదవ తరగతి, ఇంటర్ ఫలితాలపై ప్రభావం పడుతోందని వారు ఎలా పాస్ అవుతారని శుక్రవారం ఓ ప్రకటన ద్వారా రాజు నాయక్ అడిగారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డలకు విద్యాబుద్ధులు నేర్పి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువులే తమ బ్రతుకు కోసం పోరుబాట పట్టారు. గిరి పుత్రులకు చదువుతోపాటు ఆటపాటల్లో మెరికల్లా సానబేడుతున్న గురువులు నేడు చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకురాలేక తమ బిడ్డల భవిష్యత్తును తలుచుకుంటూ కుంగిపోతున్నారని అన్నారు. 15 నుంచి 20 ఏళ్లుగా నమ్ముకుని ఉన్న



ఉద్యోగం సందిగ్ధంలో పడడంతో వీధి లేక, దిక్కుతోచక, దారి కానరాక గత 13 రోజులుగా వివిధ వినూత్న కార్యక్రమాలతో విజయవాడ కేంద్రంగా ధర్నా చౌక్ నందు గురువులు పోరాటం చేపడుతూ సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. పాఠాలు బోధించే ఉపాధ్యాయులే వీధిన పడడంతో గిరిజన గురుకుల ఉపాధ్యాయులు, కళాశాలలో బోధన కుంటూ పడడంతో గిరి బిడ్డలకు చదువు అందక మధ్యలోనే మానేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి గుర్తు చేశారు. కొద్ది రోజులుగా విధులను బహిష్కరించి ఉపాధ్యాయులు సమ్మె నిర్వహిస్తున్న సంగతి కూటమి ప్రభుత్వానికి తెలుసు ఆయన ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు అర్థం కావడం లేదన్నారు. ఆత్మకూరు మండలం బైరెడ్డి గూడెంలో గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో గిరిజన బాలికల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కర్నూలు జిల్లాలో శ్రీశైలం, బైర్లూటి, కర్నూల్ తుగ్గలి ఆలూరు ఆళ్లగడ్డ మహానంది పాణ్యం, పార్వతిపురం మన్యం జిల్లా ఐటిడిఏ, సీతంపేట ఐటిడిఎ, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, నెల్లూరు, మరిన్ని ఐ టి డి ఏ పరిధిలోని గురుకుల తదితర మండలాల్లోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసనకు మద్దతుగా 20 రోజుల నుంచి వాళ్ళు సమ్మెలో పోరాటం చేస్తున్నారని, వారి మూలంగా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మా గిరిజన బిడ్డలు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా 2022 పి ఆర్ సి ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి వారికి ప్రభుత్వం ఆదుకోవాలని, గిరి పుత్రులకు విద్యాబోధన అందించేందుకు మళ్లీ తిరిగి పాఠశాలలో బోధన చేపట్టేలా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు.

# యోగ సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుంది.!

### -నిత్యం పని ఒత్తిడితో ఉండే వారికి యోగా మంచి ఔషదంలా పనిచేస్తుంది.

### -నేడు పోలీసు పెరేడ్ డ్రిల్ లో భాగంగా యోగా సాదన ఏర్పాటు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 29:నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు సాయుద బలగాలఅడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆద్వర్యంలో పోలీస్ పెరేడ్ డ్రిల్ కార్యక్రమంలో భాగంగా యోగా ట్రైనర్ ఆశ గారి సహకారంతో నిత్యం పని ఒత్తిడితో సిబ్బంది ఇబ్బందులు పడకుండా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని సదుద్దేశంతో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి ఎంతో ముందుచూపుతో మన సమాజాన్నిఆరోగ్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో యోగా అనే చక్కటి ప్రక్రియను ఏర్పాటు చెయ్యడం జరిగింది. మనకున్న ఒడిదుడుకులతో,పని ఒత్తిడితో ఎన్నోరకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ యోగాను తన దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలని తద్వారా కొన్ని అనారోగ్య సమస్యలు దురమౌతాయి. యోగ సాధన వల్ల ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని మరియు మానసిక ప్రశాంతత కల్గుతుంది. ధ్యానం,యోగా వల్ల ఎంతో ప్రశాంతత చేకూరుతుందని, సంపూర్ణముగా జీవించడం ఎలాగో ధ్యానం ద్వారానే అలవడుతుందన్నారు. పోలీసులు విధులలో రోజువారి జీవితాలు ఆరోగ్య మానసిక ఒత్తిడికి గురవుతుంటారని, యోగ సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి పూర్తిగా బయటపడవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ తో పాటు ఇన్స్పెక్టర్లు ఇస్మాయిల్ అన్సర్ భాష రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్, శ్రీనివాసులు నంద్యాల టౌన్ లోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి.

### -జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ టీం వారు 1930 టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ నవంబర్ 29: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ఆదేశాలమేరకు సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణలో భాగంగా వరల్డ్ విజన్ ఇండియా నంద్యాల ప్రాంతీయ అభివృద్ధి సంస్థ వారు యానిమల్ ఈవెంట్స్ సెలబ్రేషన్ లో భాగంగా సుమారు 137 మంది పిల్లలు మరియు వారి యొక్క తల్లిదండ్రులతో పోలీసు ఇన్స్పెక్టర్లు మారుతి శంకర్ ఇస్మాయిల్ , వరల్డ్ విజన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ తిరుపతిరావు,మదర్ సొసైటీ ఫౌండర్ రామారావు డాక్టర్ శారద భాయ్ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. నంద్యాల జిల్లా పోలీసు సైబర్ క్రైమ్ టీం ఇన్స్పెక్టర్ మారుతి శంకర్ గారు,2 టౌన్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ రంగములో ప్రస్తుతం ప్రపంచం ముందుకు వెళ్తున్న సంధర్భంలో దీన్ని అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కావున ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారుగుర్తు తెలియని మొబైల్ నంబర్స్ నుండి వచ్చే లింకులను క్లిక్ చెయ్యకండి మరియు మీ బ్యాంకు అకౌంట్ లేదా యోనో అకౌంట్ బ్లాకైందని, మీ పాన్‌కార్డు నంబర్,ఆధార్ నంబర్ అప్‌డేట్ చేసుకొనేందుకు ఈ లింక్ క్లిక్ చేయండి’ అని సందేశాలు వచ్చినప్పుడు జాగ్రతగా ఉండాలని
ప్రత్యేకమైన సందర్భాలను పండుగలను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ గిఫ్ట్ అంటూ మెసేజ్ లు వచ్చినప్పుడు ఆశపడి మోసపోవద్దు అని తెలిపారు. మోసపూరిత లోన్ యాప్ ల గురించి,మోసపూరిత




ఉధ్యోగ ప్రకటనలు మొదలగు మెసేజ్ లో ఉన్న లింక్ ని క్లిక్ చేసి, మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా నంబర్లు, పాస్‌వార్డులు, ఇతర సున్నితమైన సమాచారాన్నిపంచుకోరాదు. ఎవరైనా సైబర్ క్రైమ్ గురైనట్లయితే వెంటనే తమరు 1930కు ఫోన్ సహాయం పొందాలని తెలియజేశారు. అనంతరం నంద్యాల డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ నందు వంద (100)మంది పిల్లలతో సైబర్ క్రైమ్ సంబంధించిన టోల్ ఫ్రీ 1930 నెంబరుపై వివిధ రకాల గొడుగులతో) అవగాహన ప్రదర్శన చేయడం జరిగింది.

# ఇల్లు కొనుగోలులో మోసం చేసినందుకు కేసు నమోదు.!

### -మున్సిపాలిటీ అప్రూవల్ లేకున్నా రిజిస్టర్ చేసిన నంద్యాల సబ్ రిజిస్ట్రార్.

### -రెండవ ఫ్లోర్ కు మున్సిపాలిటీ అప్రూవల్ చేయించి ఇస్తామని చెప్పి మోసం చేసిన ప్రకాశమ్మ, ప్రకాశ్ రావు దంపతులు.

### -రాజశేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 29: నంద్యాల జిల్లా హనీఫ్ నగర్ లోని సర్వే నంబర్ 678లో గల ఇంటి నం: 26-609 ఎం చాట్ల వర్జినియా ప్రకాశమ్మ మరియు జిల్లెల్ల ప్రకాష్ రావు దంపతుల ఇంటిని నెలటూరు రాజశేఖర్ అనే టీచర్ కొనుగోలు చేయడం జరిగింది. సదరు ఇంటికి గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు నకు మాత్రమే మున్సిపాలిటీ అప్రూవల్ ఉందని, రెండవ అంతస్తు నకు అప్రూవల్ లేదని, రిజిస్ట్రేషన్ అనంతరం మున్సిపాలిటీ అప్రూవల్ చేయించి ఇస్తామని ఇరువురు దంపతులు నమ్మబలికి నేటికీ అప్రూవల్ చేయించి అప్రూవల్ కాపీ ఇవ్వనందుకు మరియు తనపై గతంలో తప్పుడు కేసు పెట్టిడం జరిగింది. పోలీసు అధికారులు ఈ కేసును పరిశీలించి న్యాయం చేయాలని రాజశేఖర్ నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన పిర్యాదు మేరకు 318(4), 351 (2) రెడ్ విత్ 3 (5) భారతీయ న్యాయ సంహిత సెక్షన్ల క్రింద ఎఫ్.ఐ.ఆర్ 243 గా కేసు నమోదు చేసినట్లు నెలాటూరు రాజశేఖర్ తెలిపారు.

బహుజన టీచర్స్ ఫెడరేషన్ లీగల్ అడ్వైజర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకుల పలుకుబడితో, చాట్ల వర్జినియా ప్రకాశమ్మ మరియు జిల్లెల్ల ప్రకాష్ రావు దంపతులు తమ ఇంటికి మున్సిపాలిటీ అప్రూవల్ చేయించి ఇవ్వకుండా, ఆ కాపీ ఇచ్చినట్లు, వారిని బెదిరించినట్లు తన క్లయింట్ రాజశేఖర్ పై




నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ లో తప్పుడు పిర్యాదు చేసి అప్పటి పోలీసులతో కేసు నం 53/2023 గా నమోదు చేయగా, గౌరవ న్యాయస్థానం నుండి సమన్స్ వచ్చిన తరువాత సి.ఎ ఫైల్ చేసి సమాచారాన్ని విషయం తెలుసుకొని, తనను మోసగించి మానసికంగా ఒత్తిడి చేశారని పేర్కొన్నారు. బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ పట్టణాల్లో మరియు నగరాల్లో స్నేహితులం అంటూ నమ్మబలికి మోసాలకు పాల్పడి ఆర్థికంగా, మానసికంగా కేసులు పెట్టుకొని సమయాన్ని, డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. అంతేకాకుండా అన్ని రకాల అనుమతుల ఇల్లులు, స్థలాలు పొలాలు కొనుక్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.టి.ఎఫ్ నేతలు సతీష్ కుమార్, జయపాల్, రాజశేఖర్ అడ్వకేట్ రాజేంద్ర ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.